క్లుప్తంగా

వసంత పంచమి వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

దేవరకొండ : పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో గురువారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లు వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో దైవభక్తిని అలవర్చుకోవాలని వారు కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, చింతపల్లి సుభాష్, టీవీఎస్.రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహ, కేసాని లింగారెడ్డి, శిరందాసు కృష్ణయ్య, వద్ద దేవేందర్, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యకు ప్రాధాన్యం



ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ భారతి

త్రిపురారం : జిల్లా పరిషత్ నుంచి వచ్చే నిధులను పాఠశాలల అభివృద్ధికి వెచ్చించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని జెడ్పీటీసీ ధనావత్ భారతి అన్నారు. గురువారం మండలంలోని చెన్నాయి పాలెం పాఠశాలలో రూ. 2.80లక్షలతో నిర్మించనున్న పాఠశాల ఆర్చీ, ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నామ రాజు, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయక్, శ్రీను, సైదయ్య, ప్రధానోపాధ్యాయులు లావురి వెంకన్న నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దశరథ నాయక్, ఉపాధ్యాయులు సైదులు, మక్లా నాయక్ గ్రామ పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న కిషన్‌నాయక్

డిండి : క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ జాతీయ కో ఆర్డినేటర్, పీసీసీ సభ్యుడు నేనావత్ కిషన్‌నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వీర బోయనపల్లి(కిష్టంపల్లిగేటు) సమీపంలో వరికుప్పల శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు గన్‌నాల్ నాయక్, ఆ పార్టీ సీనియన్ నాయకులు కేతావత్ భీల్యానాయక్, రవినాయక్, మండలాధ్యక్షుడు నల్లవెల్లి రాజేశ్‌రెడ్డితో కలిసి ఆయన హాథ్ సే హాథ్ జోడోకు సబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, రాజు, సాయి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ, తహసీల్దార్

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయ ఏర్పాటుకు గురువారం దేవరకొండ డీఎస్పీ నాగేశ్వర్‌రావుతో కలిసి తహసీల్దార్ మహేందర్‌రెడ్డి స్థల పరిశీలన చేశారు. మండల కేంద్రంలోని హైదారబాద్ రోడ్డులోని 107 సర్వే నంబర్‌లోని 12.16 ఎకరాల స్థలాన్ని పరిశీలించి హద్దురాళ్లను ఏర్పాటు చేశారు. 107 సర్వే నంబర్‌లోని భూమిలో రెండు ఎకరాల భూమిని పోలీస్ స్టేషన్ కార్యాలయ భవనం ఏర్పాటుకు గాను కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. వీరి వెంట సీఐ రవీందర్, ఎస్‌ఐ నారాయణరెడ్డి, ఆర్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి, సర్వేయర్ పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్యల కల్యాణ మహోత్సవం గురువారం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. చతు మహోత్సవానికి మండల పరిసరాల ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేదపండితులు కిరణ్‌కుమార్ శర్మ వేదమంత్రోత్సవాల మధ్య స్వామి వారి కల్యానం ఘనంగా నిర్వహించారు.

వాడవాడలా గణతంత్ర వేడుకలు

74వ గణతంత్ర దినోత్సవాన్ని మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజక వర్గాల్లోని వాడవాడలా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, రాజకీయపార్టీ, ప్రజా సంఘాల ఆఫీసుల వద్ద, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మిర్యాలగూడ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, తదితరులు




దేవరకొండ : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయజెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, తదితరులు



హాలియాలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్



మిర్యాలగూడ : ఆర్డీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ చెన్నయ్య



నాగార్జున సాగర్ : బుద్ధవనంలో జెండాను ఆవిష్కరిస్తున్న స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య



మిర్యాలగూడ టౌన్: మున్సిపల్ కార్యాలయ ఆవరణలో..



మిర్యాలగూడటౌన్: కోర్టు ఆవరణలో..



త్రిపురారంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ



తిరుమలగిరి : స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు



పెద్దవూరలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



కొండమల్లేపల్లి : కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద..



డిండి : జాతీయజెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ ప్రశాంత్



చింతపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..



చందంపేట ఎంపీడీఓ కార్యాలయంలో..



పెద్దఅడిశర్ల పల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు వద్ద..



వేములపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో..



దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో..



దేవరకొండ : కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో..



హాలియాలో కాంగ్రెస్ కార్యాలయం వద్ద..

అయ్యప్ప ఆలయానికి సీసీ కెమెరాల బహూకరణ

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీలో జలాశయతీరాన నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయానికి గురువారం దాతలు సీసీకెమెరాలు బహూకరించారు. బహుకరించిన వారిలో సుబ్రమణ్యం, దినేష్‌నాయక్, కోట్ల సైదులు, శేఖరాచారి దంపతులు పాల్గొన్నారు. వారికి ఆలయ కమిటీ నిర్వాహకులు కాటు కృష్ణ, చంద్రమౌళి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

మంచినీటి బోరు ప్రారంభం

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొండ భాస్కర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రూ.43 వేల ఖర్చుతో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మంచి నీటి బోర్, మెటార్‌ను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, కుందూరు జయవీర్ రెడ్డి లు ప్రారంభించి మాట్లాడారు. కొండ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ ధనావత్ భరతీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహదారు శ్రీనివాస రెడ్డి, రవి కుమార్, కౌన్సిల్ సభ్యులు సోమన్న, హుస్సేన్, భాస్కర్ నాయక్, అనుముల వెంకట్ రెడ్డి, పీబీ రవి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కార్యాలయం..

చందంపేట : చందంపేట మండలంలోని పోలేపల్లి గేటు వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యాలయాన్ని చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్దేవర్‌పల్లిలో ఉన్న కార్యాలయాన్ని రైతులు, ప్రజల సౌకర్యార్థం పోలేపల్లి గేటు వద్దకు మార్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లచ్చిరాంనాయక్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

పైరవీలతో బదిలీలు సరికాదు

మిర్యాలగూడ అర్బన్ : ఒక వైపు పారదర్శకంగా బదిలీలు చేస్తామని పేర్కొంటూనే మరో వైపు పైరవీలు చేసిన వారిని కోరుకున్న స్థానాల్లో బదిలీలు చేస్తూ విద్యా శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం తగదని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దశరథ నాయక్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాటాడారు. బదిలీల కోసం వేలాదిమంది ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారన్నారు.

బీఆర్ఎస్‌వి అసత్య ప్రచారాలు

త్రిపురారం : కాంగ్రెస్ పార్టీ నుంచి 100మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారంటు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్ అన్నారు. గురువారం మండల కాంగ్రెస్ నాయకులు కంపాసాగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టయ్య, ఎంపీపీ గౌరవ సలహదారు శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, ఐఎన్‌టీయూసీ కౌన్సిల్ సభ్యులు ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో బీఎల్ఆర్

మిర్యాలగూడ : మండలంలోని ఈదులగూడెంలో శ్రీశ్రీశ్రీ దుర్గా నాగలింగేశ్వర సహిత శ్రీ అయ్యప్ప స్వామివారి విగ్రహం, ధ్వజస్తంభ మహోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు , దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ మండల పరిధిలోని రవీంద్రనాయక్ తండాలో రూ.5లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, శిరందాసు కృష్ణయ్య, టీవీఎన్‌రెడ్డి, సర్పంచ్ గిమ్లాబాల్య నాయక్, పద్మదస్రునాయక్, నిర్మల, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే ఆలయాలకు మహార్దవ వచ్చిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని అక్కంపల్లిలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, సర్పంచ్‌లు కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, అర్వపల్లి నర్సింహ, సిరసువాడ శ్రీను, శీలం శేఖర్‌రెడ్డి,ఎర్ర యాదగిరి పాల్గొన్నారు.

డిండి : మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ హరిత సోమేశ్వర, శ్రీ సీతారామ చంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ భీల్యానాయక్, డాక్టర్ రవినాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానిచారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ విజయేందర్‌రెడ్డి, ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఆర్‌వీఆర్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఇందిరాభాస్కర్‌రెడ్డి, జయంత్ ఉన్నారు.

మార్కెట్ డైరెక్టర్‌కు సన్మానం

నిడమనూరు : నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోగుల వెంకన్నను గురువారం తన బాల్య మిత్రులు సన్మానించారు. బాల్య మిత్రుడు మార్కెట్ డైరెక్టర్ కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. బొల్లం శ్రీనివాస్‌యాదవ్, కర్నాటి శ్రీనుకుమార్, పగిళ్ల నర్సింహ, మాతంగి సులేమాన్, సైదులు, ఎల్లయ్య, జక్కలి శ్రీను పాల్గొన్నారు.



వెంకన్నను సన్మానిస్తున్న బాల్యమిత్రులు

జాన్‌పహాడ్ ఉర్సుకు ప్రత్యేక బస్సులు

మిర్యాలగూడ టౌన్ : పాలకీడు మండలంలోని జాన్‌పహాడ్ ఉర్సుకు మిర్యాలగూడ డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నటుల ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ తెలిపారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో .జాన్‌పహాడ్ ఉర్సుకు ప్రత్యేక బస్సును ప్రారంభించి మాట్లాడారు. 26వ తేదీ నుంచి 28 వరకు జాన్‌పహాడ్‌కు ప్రతి 15నివిషాలకు ఒక బస్సును దామరచర్ల మీదుగా నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 20 బస్సులను నడిపిస్తున్నామని అన్నారు. భక్తుల కోరిక మేరకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నామ న్నారు. ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం సాగుతుందన్నారు. ఆర్టీసీని అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ సంధ్యారాణి తదితరులు ఉన్నారు.

'హాథ్ సే హాథ్ జోడో'ను విజయవంతం చేయాలి

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గంలో ఫిబ్రవరి 6నుంచి నిర్వహించనున్న 'హాథ్ సే హాత్ జోడో' యాత్రను విజయవంతం చేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ యానూస్, కేతావత్ బీల్యానాయక్, వడ్త్య రమేశ్‌నాయక్, దూదిపాల వేణుధర్‌రెడ్డి, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, శ్రీధర్‌రెడ్డి, జాల నర్సింహారెడ్డి, ఎంఏ.సిరాజ్‌ఖాన్, నజీర్‌అహమ్మద్, నారాయణ, అమర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : టీపీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు 'హాథ్‌సే హాథ్ జోడో' కార్యక్రమంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో చేపట్టిన జోడో కార్యక్రమంలో ఆయన పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

నిడమనూరు : మండలంలోని బొక్కమంతులపాడ్‌లో బొడ్రాయి, గ్రామ దేవతల విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవాలు గురువారం నిర్వహించారు. రెండు రోజులుగా వివిధ పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహిస్తూ శుద్ధి చేశారు. గురువారం బొడ్రాయి ప్రతిష్ఠ , కనకదుర్గమ్మ, ముత్యాలమ్మ ఇతర గ్రామ దేవతల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ నేత రంజిత్ యాదవ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

మిర్యాలగూడ : దాతలు గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములుకావాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని వెంకటాద్రి పాలెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో పుట్టా ప్రభాకర్‌రెడ్డిపావనిలు తమ సొంత ఖర్చులతో పుట్టా మీనారెడ్డి అనసూయమ్మ జ్ఞాపకార్థంగా రూ.2.50లక్షలతో నిర్మించిన నూతన కళావేదకను గురువారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలంగాణ రాష్ట్ర ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల మృతిచెందిన దుబ్బతండా సర్పంచ్ మాలోతు అంజమ్మ కుమారుడు హరిబాబునాయక్ సంస్మరణ సభలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని మండల సర్పంచ్‌ల ఫోరం తరపున రూ.2లక్షల ఆర్థిక సాయం అందజేశారు.



కళావేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే..

మండలంలోని అవంతీపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో, మండలంలోని ఈదులగూడెంలో చేపట్టిన శ్రీశ్రీశ్రీ దుర్గా నాగలింగేశ్వర సహిత శ్రీ అయ్యప్ప స్వామి వారి నూతన విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవాల్లో గురువారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ సరళహన్మంత రెడ్డి, పద్మయ్య, వెంకన్న, సైదులు, వెంకటేశ్వర్లు, శేఖర్, శరత్‌బాబు, రామ్మూర్తి, దుర్గాశంకర్, నందకిషోర్‌యాదవ్, ఏడుకొండలు, జానకిరెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భగత్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండలంలోని పిల్లిగుండ్ల తండాలో జరుగుతున్న శ్రీ గణపతి, దత్తాత్రేయ, వెంకటేశ్వర, ఆంజనేయ, నందీశ్వర విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంబ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఆయన గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఆలయ అర్చకులు ఎమ్మెల్యేతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్‌ను గ్రామస్తులు, ఆలయ ప్రధాన పూజారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జటావత్ బాజుశంకర్ నాయక్, నాయకులు నాగయ్య, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి,ముని, సక్క, చందర్, హరికృష్ణ, పెద్దిరాజు, రమేష్, చందర్ పాల్గొన్నారు.

బెంచీల బహూకరణ

మిర్యాలగూడ : మండలంలోని సల్కునూరు ప్రాథమిక పాఠశాలకు దూదిమెట్ల నిర్మల జ్ఞాపకార్థంగా ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు రూ.10వేల విలువ చేసే బెంచీలను సర్పంచ్ అంకెపాక రాజు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సైదానాయక్, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీను, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, రాధిక ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు ముకిరాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వేణు, సభ్యులు సైదులు, శ్రీకాంత్, నరేష్, వినయ్, సురేష్, మహేష్, విద్యాసాగర్, నాయకులు వెంకన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.